ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

నిరసన తెలుపుతున్న సమగ్రశిక్ష ఉద్యోగులు

కామారెడ్డి, డిసెంబర్ 19 : సమగ్ర శిక్ష ఉద్యోగులకు సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సమగ్రశిక్ష ఉద్యోగులు కోరారు. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట సమగ్రశిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మె గురువారానికి 11వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమను రెగ్యులర్ చేయాలని, అప్పటి వరకు వెంటనే పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. పీఆర్టీయూ తెలంగాణ జిల్లా శాఖ మద్దతు తెలిపింది. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, పీఆర్టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు అంబీర్ మనోహర్ రావు, ప్రధాన కార్యదర్శి జనపాల లక్ష్మీరాజం, ఉద్యోగులు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సు

కామారెడ్డి, డిసెంబర్ 19 : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లిలో లింగంపేట మండలానికి చెందని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలలో గురువారం మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. జిల్లా మానసిక వైద్యాధికారి డాక్టర్ రమణ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే క్రమ శిక్షణతో ఉంటూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఎటువంటి మానసిక సమస్యలు ఉన్నా టోల్ ఫ్రీ నంబర్ 14416ను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సోషల్ వర్కర్ డాక్టర్ రాహుల్ కుమార్, ఆరోగ్య పర్యవేక్షకులు దేవకృప, అధ్యాపక సిబ్బంది, ఇర్షనా బేగం, అలేఖ్య, శ్రీదేవి, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

మైనార్టీ జూనియర్ బాలుర కళాశాల పరిశీలన

కామారెడ్డి, డిసెంబర్ 19 : పట్టణంలోని మైనార్టీ జూనియర్ బాలుర కళాశాలను జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి దయానంద్ గురువారం సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి, కళాశాలలోని వసతుల గురించి తెలుసుకున్నారు. పౌష్టికాహారం అందించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులు తరగతులకు హాజరయ్యేలా చూడాలన్నారు. అన్ని రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆయన వెంట ఆర్ఎల్‌సీ కిరణ్ గౌడ్, ప్రిన్సిపాల్ ఇంతియాజ్ అలీ, డిప్యూటీ వార్డెన్ ఆరీఫ్, అధ్యాపకులు ఉన్నారు.

బాలల హక్కులపై అవగాహన

నస్రుల్లాబాద్, డిసెంబర్ 19 : బీర్కూర్‌లోని బీసీ గురుకుల, కస్తూర్బా పాఠశాలల్లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు బాలల హక్కులపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్స్ మోహన్, వీణ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం కల్పించిన బాలల హక్కులను పొందడం ప్రతి విద్యార్థి హక్కు అని అన్నారు. బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శివకుమార్, కేజీబీవీ ప్రత్యేక అధికారిణి గీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కడుపు నొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్య

భిక్కనూరు, డిసెంబర్ 19 : కడుపు నొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని జంగంపల్లికి చెందిన బందెల శివరాజ్ (48) కొంత కాలంగా కడుపు నొప్పితో బాధపడుతూ దవాఖానలో వైద్యం చేయించుకున్నాడు. తగ్గక పోవడంతో బుధవారం రాత్రి గ్రామంలోని పాత ఇంటి వద్ద ఉన్న మేకల కొట్టంలో ఉరేవేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగించాలి

కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

కామారెడ్డి, డిసెంబర్ 19 : మున్సిపల్ పరిధిలోని పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగించాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లతో కలిసి జిల్లాలోని మున్సిపల్ అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. శానిటేషన్, ఇందిరమ్మ ఇండ్ల సర్వే, పన్నుల వసూళ్లు, అమృత్ పథకం, ఇంజినీరింగ్ పనులు, నర్సరీల్లో మొక్కల పెంపకం, వీధి లైట్లు, ఇంటింటి చెత్త సేకరణ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మున్సిపల్ పరిధిల్లో శానిటేషన్ కార్యక్రమాలను నిరంతరం కొనసాగాలని సూచించారు. వంద శాతం ఇంటింటి చెత్తను సేకరించాలన్నారు. ముఖ్యంగా కమర్షియల్ ప్రాంతాల్లో చెత్తను ప్రతిరోజూ తీయాలని, నాటిన మొక్కలకు నీళ్లు పోయాలని, నీటి సరఫరాలో అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కింద మంజూరైన నిధులతో పనులు పూర్తి చేసి ఫొటోలు, నిధుల ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు శ్రీహరి, స్పందన, మున్సిపల్ ఇంజినీర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మేనేజర్లు, పలు విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో జిల్లా ముందుంటుంది

కౌన్సిలర్ ఫర్ గ్రీన్ రెవెల్యూషన్, తెలంగాణ విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న స్కూల్ ఎర్త్ క్లబ్ యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాంలో భాగంగా కలెక్టర్ కార్యాలయంలో లీడ్ ఎర్త్ లీడర్స్ కాంక్లేవ్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో జిల్లా ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. సీజీఆర్ సంస్థ విద్యార్థులను భాగస్వాములను చేసి చేపట్టిన పర్యావరణ కార్యక్రమాలను అభినందించారు. విద్యార్థులు పాఠశాలలు, పల్లెల్లో కలిసి కట్టుగా పర్యావరణ పరిరక్షణలో పాల్గొని జిల్లాను ఉన్నత స్థాయిలో ఉంచేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సీజీఆర్ అధ్యక్షురాలు లీలా, డీఈవో రాజు, డీఆర్డీవో సురేందర్, ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్ రామకృష్ణ, జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ జ్యోతి, డీఏవో తిరుమల ప్రసాద్, డీఎస్‌వో సిద్దిరాంరెడ్డి, సీజీఆర్ వ్యవస్థాపకుడు లక్ష్యారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వెంకట్‌రెడ్డి, సభ్యులు అన్నమయ్య, అనుదీప్, జ్ఞానేశ్వర్, నగేశ్, నల్సార్ విశ్వ విద్యాలయ విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

'మున్సిపల్ సామగ్రిని దొంగచాటుగా అమ్ముకున్నారు'

నిరుపయోగంగా ఉన్న బోరు మోటర్లు, విడి భాగాలు

కామారెడ్డి, డిసెంబర్ 19 : కామారెడ్డి మున్సిపల్‌కు చెందిన బోరు మోటర్లు, విడి భాగాలు, ఎలక్ట్రికల్ సామగ్రిని దొంగతనంగా అమ్ముకున్న వారిపై చర్యలు తీసుకొని, వాటిని రికవరీ చేయాలని 8 వార్డు కౌన్సిలర్ నిట్టు కృష్ణమోహన్ డిమాండ్ చేశారు. మున్సిపల్ పరిధిలోని ఎంబీఆర్, ఎల్లమ్మ సంప్, గడి వాటర్ ట్యాంక్, బుర్ర మత్తడి ప్రాంతాల్లో ఉన్న మోటర్లు, పంపులు, కాపర్ వైండింగ్ వైర్, జీఐ పైపులు, బోర్స్ కేబుల్ వైర్లు, ఓల్డ్ స్ట్రీట్ లైట్ డోమ్స్, నీటి సరఫరా, ఎలక్ట్రికల్ సంబంధించిన కొత్త, పాత విడిభాగాలను సుమారు 12 ట్రాక్టర్లలో న్యూ ఫిల్టర్ బెడ్ వద్దకు చేర్చి, వాటిని దొంగతనంగా ఎత్తుకెళ్లి అమ్ముకున్నారని ఆరోపించారు. వీటిని ఎవరు, ఎవరి ఆదేశాల మేరకు తరలించారని, వీటిపై విచారణ చేపట్టి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం

నాగిరెడ్డిపేటలో కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న నాయకులు

బాన్సువాడ రూరల్/కామారెడ్డి/బీబీపేట్/నాగిరెడ్డిపేట, డిసెంబర్ 19 : డాక్టర్ అంబేద్కర్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పార్లమెంట్‌లో చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బాన్సువాడ మండలం బోర్ల గ్రామంలో అంబేద్కర్, దళిత సంఘాల ఆధ్వర్యంలో అమిత్‌షా దిష్టిబొమ్మను గురువారం దహనం చేశారు. నిండు పార్లమెంట్‌లో అంబేద్కర్‌ను అవమానించేలా హేళన చేస్తూ మాట్లాడిన అమిత్‌షా వెంటనే కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆయన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని అన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సాయిలు, ప్రధాన కార్యదర్శి అనిల్, దళిత నాయకులు నర్సింహులు, సాయిలు, విఠల్, రాజారాం, ఆనంద్, గంగారాం, నాగభూషణం, దిలీప్ తదితరులు పాల్గొన్నారు. కామారెడ్డిలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బీబీపేటలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రమేశ్ తదితరులు పాల్గొన్నారు. నాగిరెడ్డిపేటలో అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. మండల కేంద్రంలోని చీనూర్ రోడ్డు నుంచి ప్రధాన రహదారిపై కొవ్వొత్తుల ప్రదర్శనతో నిరసన తెలుపుతూ.. ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం చేరుకున్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు మిద్దె బాబురావు, మాజీ జడ్పీటీసీ జయరాజ్, జిల్లా మత్స్యకారుల సంఘం డైరెక్టర్ సాయిలు, దళిత నాయకులు యాదయ్య, బాబురావు, లక్ష్మణ్, పోచయ్య, బలరాం తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ భూమి కబ్జాకు యత్నం

భిక్కనూరు, డిసెంబర్ 19 : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీకి సంబంధించిన భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమిస్తున్నారని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రాజు అన్నారు. గతంలో అప్పటి సర్పంచ్ నాగభూషణంగౌడ్ పీతిరి వాగు పక్కన ఎకరం స్థలం శ్మశాన వాటిక కోసం కేటాయించారని, ఇప్పటికీ కూడా అందులో అంత్యక్రియలు నిర్వహిస్తున్నారని అన్నారు. కానీ.. ఇటీవల కొందరు వ్యక్తులు ఆ భూమిలో వెంచర్ పేరుతో కబ్జాకు యత్నిస్తున్నారని, అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తాటికొండ స్వామి, సురేశ్ ఉన్నారు.

సంక్షిప్తంగా..

- **మున్సిపల్ కమిషనర్‌గా స్పందన -** కామారెడ్డి, డిసెంబర్ 19 : కామారెడ్డి పట్టణ మున్సిపల్ కమిషనర్‌గా స్పందన గురువారం బాధ్యతలు స్వీకరించారు. అంతకముందు బాన్సువాడ, ఎల్లారెడ్డి ఇన్‌చార్జి కమిషనర్‌గా ఉన్న శ్రీహరిరాజ్ కామారెడ్డి ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్‌గా ఉండేవారు. ఆయన స్థానంలో హెచ్ఎం స్పందన సంగారెడ్డి నుంచి బదిలీపై వచ్చారు.
- **ప్రజలు అప్రమత్తంగా ఉండాలి -** బీబీపేట్(దోమకొండ), డిసెంబర్ 19 : ఆన్‌లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్సై సుబ్రహ్మణ్యాచారి అన్నారు. దోమకొండలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సమీపంలో ప్రజలకు ఆన్‌లైన్ మోసాలపై గురువారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రమేశ్, శ్రీకాంత్, నాయకులు శ్రీనివాస్, యాదగిరి, కిషన్, కిష్టారెడ్డి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.
- **మానసిక ప్రశాంతతకు ధ్యానం అవసరం -** కామారెడ్డి, డిసెంబర్ 19 : జిల్లా కేంద్రంలోని కళాభారతి ఆడిటోరియంలో మానసిక ప్రశాంతతకు రాజయోగ ధ్యాన అవగాహన కార్యక్రమాన్ని పురపాలక సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందూప్రియ, ఓం శాంతి హైదరాబాద్‌కు చెందిన అంజలి, రజిని, సంతోష్, చంద్రకళ, అనిల్, జయ, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.
- **పోగొట్టుకున్న ఫోన్ల అందజేత -** కామారెడ్డి, డిసెంబర్ 19 : పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను బాధితులకు పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి గురువారం జిల్లా కేంద్రంలోని పట్టణ పోలీసుస్టేషన్‌లో అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న వారు ఫిర్యాదు చేయడంతో సీఈఐఆర్ ద్వారా ట్రేస్ చేసి మొత్తం 13 మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగించినట్లు తెలిపారు.
- **ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన -** బాన్సువాడ రూరల్/రాజంపేట్, డిసెంబర్ 19 : బాన్సువాడ మండలంలోని తాడ్కోల్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఎంపీడీవో బషీరుద్దీన్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రశాంతి చేస్తున్న సర్వే తీరును పరిశీలించి ఆమెకు పలు సూచనలు చేశారు. రాజంపేటలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో రఘురాం ఉన్నారు.
- **బీర్కూర్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు -** నస్రుల్లాబాద్, డిసెంబర్ 19 : బీర్కూర్‌లోని బాన్సువాడ –బీర్కూర్ రహదారిపై గురువారం ఏఎస్సై సీతారామమ్మ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఆమె తెలిపారు.
- **నేడు 'డయల్ యువర్ ఆర్టీసీ' -** బాన్సువాడ టౌన్, డిసెంబర్ 19 : నేడు డయల్ యువర్ ఆర్టీసీ ఆఫీసర్ కార్యక్రమం ఉంటుందని నిజామాబాద్ రీజినల్ మేనేజర్ జ్యోత్స్న తెలిపారు. బాన్సువాడ ఆర్టీసీ డిపోను ఆమె గురువారం సందర్శించారు. ప్రజలు 9959226020 నంబర్‌కు సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు సమస్యలపై ఫోన్ చేయాలని సూచించారు. నిజామాబాద్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ సరస్వతి, బాన్సువాడ డిపో మేనేజర్ సరితాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

జాన్కంపల్లి ఖుర్దులో టేకు దుంగలు స్వాధీనం

అటవీకార్యాలయంలో పట్టుకున్నటేకు దుంగలు

ఎల్లారెడ్డి రూరల్, డిసెంబర్ 19: మండలంలోని జాన్కంపల్లి ఖుర్దు గ్రామంలో గురువారం అక్రమంగా నిల్వ ఉంచిన టేకు దుంగలను స్వాధీనం చేసుకొని కార్యాలయానికి తరలించినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. అటవీశాఖ డిప్యూటీ రేంజ్ అధికారి శ్రీనివాస్‌నాయక్ మాట్లాడుతూ.. ఈనెల18న జాన్‌కంపల్లి ఖుర్దులో అక్రమ టేకు దుంగలు ఉన్నట్లు పక్కా సమాచారం రావడంతో బుధవారం ఇద్దరు సిబ్బందిని మఫ్టీలో గ్రామానికి పంపగా టేకు దుంగలు దొరకలేదన్నారు. తిరిగి గురువారం ఉదయం సిబ్బందితో కలిసి జాన్కంపల్లి ఖుర్దు గ్రామానికి వెళ్లి వెతకగా.. గ్రామానికి చెందిన గొల్ల నారాయణకు చెందిన బీడు భూమిలో గడ్డితో కప్పి ఉంచిన టేకు దుంగలు దొరికాయన్నారు. వాటిని ట్రాక్టర్ ద్వారా ఎల్లారెడ్డి అటవీశాఖ కార్యాలయానికి తరలించినట్లు ఆయన తెలిపారు. ఆయనతో పాటు బీట్ ఆఫీసర్లు శేఖర్‌రెడ్డి, రాజ్‌కుమార్, సవిత, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది జీవన్, హరి తదితరులున్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my Client **M/s Shriram Finance Ltd, Branch: BANSWADA** had agreed to accord Loan to **Mergewar Balaji** S/o Mergewar Ganesh, Age 34 Yrs, Occ:Business, R/o H.No.8-84, Jukkal (V) Jukkal (M), Kamareddy (Dist) by mortgage of the schedule referred property of **Mergewar Renuka W/o Mergewar Ganesh.** The above prospective Loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my Client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be "Waived and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

That the Demolished House Open Place House No.2-32/B admeasuring 15X48'=720.00 Sq. Feets, or 80.00 Sq. Yards or 66.89 Sq.Mtrs is situated at Jukkal (V) Jukkal Mandal, Kamareddy District, within the Gram Panchayat Limits of Jukkal, under the Jurisdiction of Regn. Sub Dist Bichkunda and Dist.Regn .Nizamabad Bounded as
North: 5 Feets way
South: Open place of Hanmanth
East : Gram Panchayat Road
West : Land of Jalaiah

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad, Cell: 9848094409

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Branch Banswada, Dist. Kamareddy agreed to accord Loan to **Borrower:** Kontham Raj Kumar S/o Kontham Kishan, Age 45 Yrs, Occ:Business, R/o H.No.1-121/2, Chillargi (V) Pitlam (M), Kamareddy (Dist) mortgage of the schedule referred property of **Kontham Raj Kumar & Kontham Kavya** (Co-Borrowers). The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, Claim, or objection of whatsoever nature may put forth their Claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be Waived' and not binding on my Client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.Hence this notice

SCHEDULE PROPERTY-A (Kontham Kavya)
That the Open Place of Dismantled House No.3-101/1/3 admeasuring Eastern side 57'-7'' Fts, Western side 58'-6" fts, Northern side 38'-9" fts, Southern side 38'-9" fts, total extent 249.90 Sq. Yds or equal to 208.94 Sq.Mtrs situated at Pitlam Village of Pitlam Mandal, Kamareddy District, within the limits of Gram Panchayat Pitlam, Registration District Nizamabad, Registration Sub-District Banswada Bounded as below, **East** : Open place of Purchaser, **West** : Gram Panchayat Road,**North**: House of Hari singh,**South** : House of Bhadri Narayana.

SCHEDULE PROPERTY-B (Kontham Kavya)
That the Open Place of Dismantled House No.3-301/1/2 admeasuring Eastern side 56'-6'' Fts, Western side 57'-7" fts, Northen side 39'-6" Fts, Southern side 39'-6" fts, total extent 250.34 Sq.Yds or equal to 209.31 Sq.Mtrs situated at Pitlam Village of Pitlam Mandal, Kamareddy District, within the limits of Gram Panchayat Pitlam, Registration District Nizamabad, Registration Sub-District Banswada Bounded as below **East :** Open place of Kontham Raj Kumar, **West**: 12 feets wide own way and Open place of Purchaser, **North :** House of Chippa Hanmandlu , **South** : House of Badri Narayana.

SCHEDULE PROPERTY - C (Kontham Raj Kumar)
That the RCC Roofed (G+1) building G.P.No.3-101/1 (Part) admeasuring Eastern side 12'-0'' Fts, Western side 12'-0'' fts, Northern side 35'-0'' fts, Southern side 35'-0" fts, total extent 46.66 Sq. Yds or equal to 39.01 Sq.Mtrs, out of which RCC roofed Ground Floor Plinth area 420.0 Sq.fts and First Floor Plinth area 420.0 Sq.fts situated at Pitlam Village of Pitlam Mandal, Kamareddy District, within the limits of Gram Panchayat Pitlam, Registration District Nizamabad, Registr ation Sub-District Banswada. Bounded as below, **East** : Pitlam-Banswada Road,**West**: Open place of Vendee, **North** :3'-0" wide Lane way and House of Chippa Hanmandlu, **South**: Remaining Building of Vendor.

SCHEDULE PROPERTY-D (Kontham Kavya)
That the Open Place of Dismantled House No. 3-101/1/1 admeasuring Eastern side 55'-7'' Fts, Western side 56'-6" fts, Northern side 41'-3" fts, Southern side 41'-3" fts, total extent 256.85 Sq.Yds or equal to 214.75 Sq.Mtrs situated at Pitlam Village of Pitlam Mandal, Kamareddy District, within the limits of Gram Panchayat Pitlam, Registration District Nizamabad, Registration Sub-District Banswada
Bounded as below, **East** : Building of Kontham Raj Kumar and Gynaiah Gari Tirumala Reddy **West:** 12 feet wide own way and Open place of Kontham Kavya,**North:** House of of Rama Goud,**South:** House of Badri Narayana

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad, Cell: 9848094409

నాణ్యమైన ఆహారం అందించాలి

లింగంపేట, డిసెంబర్19: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని ఎంపీడీవో నరేశ్ సూచించారు. మండలంలోని శెట్పల్లి, అయ్యపల్లి, అయ్యపల్లి తండాల్లోని ప్రభుత్వ పాఠశాలలతోపాటు అంగన్‌వాడీ కేంద్రాన్ని గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శెట్పల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం రుచి చూశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన ఆహారంతో పాటు పరిశుభ్రమైన కూరగాయలతో భోజనం వడ్డించాలని సూచించారు.

సమయపాలన పాటించాలి..

పెద్ద కొడప్‌గల్, డిసెంబర్19: ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఎంఈవో ప్రవీణ్ కుమార్ సూచించారు. గురువారం ఆయన మండలంలోని కాటేపల్లి తండా పాఠశాలను సందర్శించి పాఠశాలకు సంబంధించిన రికార్డులు, మధ్యాహ్న భోజనం పరిశీలించారు.

ఇండ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

గాంధారి మండలం పిస్కీల్‌గుట్ట తండాలో సర్వేను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్

గాంధారి, డిసెంబర్ 19: ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని పిస్కీల్‌గుట్ట తండాలో అధికారులు నిర్వహిస్తున్న సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారిని మాత్రమే గుర్తించాలని అధికారులకు సూచించారు. మండలంలో ఇప్పటి వరకు పూర్తయిన సర్వే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్వేకు వచ్చే అధికారులకు సహకరించాలని ఇండ్ల యజమానులకు సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో రాజేశ్వర్, నయాబ్ తహసీల్దార్ రవి, ఎంపీవో లక్ష్మీనారాయణ, సీనియర్ అసిస్టెంట్ భక్తీయా రొద్దీన్ తదితరులు ఉన్నారు.

సర్వేను పర్యవేక్షిస్తున్న సబ్ కలెక్టర్..

నిజాంసాగర్, డిసెంబర్ 19 : మండలంలోని బంజపల్లి గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పర్యవేక్షించారు. ఆమె మాట్లాడుతూ..ఈ సర్వేను ఎలాంటి తప్పులు లేకుండా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గాంధర్, ఎంఆర్వో భిక్షపతి, ఎంపీవో అనిత, ఐకేపీ ఏపీఎం రాంనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలి..

పెద్ద కొడప్‌గల్, డిసెంబర్ 19 : ఇందిరమ్మ ఇండ్ల సర్వే వివరాలను యాప్‌లో తప్పులు లేకుండా నమోదు చేయాలని సబ్ కలెక్టర్ కిరణ్మయి అధికారులకు సూచించారు. పిట్లం మండల కేంద్రంలో సబ్‌కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించి మాట్లాడారు. అనంతరం చిన్న కొడప్‌గల్ గ్రామ శివారులోని జాతీయ రహదారి 161 పక్కనే ఉన్న నూతన పెట్రోల్ బంక్ స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో కమలాకర్, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రతీ ఇంటిని సర్వే చేయాలి..

ఎల్లారెడ్డిరూరల్, డిసెంబర్ 19: ఆన్‌లైన్‌లో వచ్చిన ప్రతి ఇంటినీ సర్వే చేసి పూర్తి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఎంపీడీవో ప్రకాశ్ సూచించారు. మండలంలోని కళ్యాణి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఆయన పరిశీలించారు. సర్వేకు వచ్చిన సిబ్బందికి సరియైన సమాచారాన్ని ఇవ్వాలని ఆయన ఇంటి యజమానులకు సూచించారు. ఆయనతో పాటు జూనియర్ అసిస్టెంట్ సంగమేశ్వర్‌రెడ్డి, గ్రామ సెక్రటరీ సుధారాణి తదితరులున్నారు.

సర్వే తనిఖీ చేసిన ప్రత్యేక అధికారిణి..

నాగిరెడ్డిపేట, డిసెంబర్ 19: మండలంలోని లింగంపల్లి కలాన్, ధర్మారెడ్డి, తాండూర్ గ్రామాల్లో చేపడ్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను మండల ప్రత్యేక అధికారిణి రత్నం, ఎంపీడీవో ప్రభాకర్ తనిఖీ చేశారు. సర్వే పూర్తి చేసిన వాటి ఆన్‌లైన్ పరిశీలించారు. సర్వే త్వరిత గతిన పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. వారివెంట లింగంపల్లి కలాన్ గ్రామ కార్యదర్శి వనజ, ధర్మారెడ్డి గ్రామ కార్యదర్శి రమేశ్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాల తనిఖీ

చిన్న దేవాడ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి

బిచ్కుంద, డిసెంబర్ 19: మండల కేంద్రంలోని చిన్న దేవాడ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను బాన్సువాడ సబ్‌కలెక్టర కిరణ్మయి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన వివరాలు అడిగి తెలుసుకున్నారు. రెండు రోజుల నుంచి మధ్యాహ్న భోజనం పెట్టడం లేదని విద్యార్థులు సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. మధ్యాహ్న భోజనం నిలిచి పోవడానికి గల కారణాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఆమెవెంట తహసీల్దార్ సురేశ్, ఆర్ఐ రవీంద్రనాథ్, ఎంఈవో